# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 18 ఏప్రిల్, 2025 | పేజీలు : 06





**భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి**

# రైతుల భూములకు భరోసా భూభారతి చట్టం



## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి

**ప్రజాపక్షం/చింతపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం రైతులకు భరోసా చట్టమని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహనా సదస్సుకు వారు హాజరయి మాట్లాడారు. రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్‌డేట్ చేయడం జరుగుతుందన్నారు. భూభారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానిక ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటి ఛైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మునుగోడు మాజీ ఎంఎల్‌ఎ ఉజ్జిని యాదగిరిరావు, ఏఎస్‌పి మౌనిక, రెవెన్యూ శాఖ జెసి శ్రీనివాస్, ఆర్‌డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ, నాగభూషణం, వెంకటయ్యగౌడ్, భవానిపవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.



## భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కారం

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం జిల్లాలోని గరిడేపల్లి మండల కేంద్రంలోని రామకోటయ్య ఫంక్షన్ హాల్‌లో భూభారతి చట్టం 2025పై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా ఎస్‌పి కె నర్సింహతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలులో తెచ్చిందన్నారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగిందని, ఇప్పుడు మండల స్థాయిలో ప్రజలకు చట్టంపై అవగాహన ఇచ్చేందుకు 23మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ధరణీలో పరిష్కరించలేని సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించవచ్చని తెలిపారు. కలెక్టర్, కోర్టు ద్వారానే పరిష్కరించుకునే అవకాశం ఉండేదన్నారు. నేడు భూ భారతీతో అధికార వికేంద్రికరణం జరిగిందన్నారు. సమస్యను పరిష్కరించేందుకు తహసీల్దార్, ఆర్‌డిఓ, కలెక్టర్ స్థాయిలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద భూ భారతి అమలు జరుగుతుందని తదుపరి జిల్లాలోని ఒక్కోక్క మండలాల్లో అమలు చేస్తామన్నారు. జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతీ చట్టం అమలు అవుతుందన్నారు. భూ సమస్య ఉందని చెప్పే రైతులు అందుకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం ఉండాలన్నారు. భూ భారతీ చట్టం ద్వారా 13బి, పాస్ బుక్కు నందు 2020 అక్టోబర్‌లో దరఖాస్తు చేసుకున్న సాదాబైనామాలను పరిష్కరిస్తామన్నారు. జిల్లా ఎస్‌పి కె నర్సింహ మాట్లాడుతూ భూ భారతీ చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలు భూమి హద్దుల వద్ద ఘర్షణలుకు పోయి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అనవసరంగా గోడవలకు దిగితే రౌడిషీట్ పిడి యాక్టు నమోదు చేస్తామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ ఈ భూభారతి చట్టంలో సాదాబైనామా అమలు, విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, సర్వే నెంబర్ల మార్పులు లాంటివి చేయవచ్చని తెలిపారు. రెవెన్యూ ప్రక్షాళనలో భాగంగా జిల్లాలో 279 మంది గ్రామ పరిపాలన అధికారులు త్వరలో రాబోతున్నారని దీంతో గ్రామ స్థాయిలోనే అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ శ్రీనివాసులు, తహసీల్దార్‌లు కవిత,నాగార్జున్ రెడ్డి, సైదులు, కమలాకర్, మంగ, జ్యోతి, సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు సత్యనారాయణ, సుధాకర్ పాల్గొన్నారు.




## ప్రతి రైతుకు మేలు జరిగేది భూ భారతి చట్టం : ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/దేవరకొండ:** భూ భారతి చట్టం చారిత్రాత్మక చట్టం అని దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ అన్నారు. భూ భారతి చట్టం 2025పై గురువారం దేవరకొండ రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ప్రతి రైతుకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, రైతుల భూముల సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డిలు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసమావేశంలో ఎడిఎ శ్రీలక్ష్మి , తహశీల్దార్ సంతోష్‌కిరణ్, ఎంపిడివో డానియల్, సిరాజ్‌ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, రాంసింగ్, రైతులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇక మున్సిపల్ పనులపై 'డే బై డే' రివ్యూ

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇక మున్సిపల్ పనులపై డే బై డే సమీక్ష నిర్వహించి పనిచేయని వారిపై చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌లు హెచ్చరించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్‌లు పనులపై సమీక్షించారు. పట్టనంలోని పారిశుద్ధ్యం, మురుగుకాల్వలు, తాగునీరు, విద్యుత్ సరఫరా, వీది దీపాలు ఇతర కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు రద్దీగా ఉండే ప్రధాన ప్రదేశాలైన డాక్టర్స్ కాలనీ, కూరగాయల మార్కెట్, బస్టాండ్, ఇతర ప్రదేశాల్లో డ్రైనేజీ గాని, చెత్తగాని లేకుండా శుభ్రంగా ఉంచాలని సూచించారు. పట్టణంలో వీది దీపాలు లేని ప్రతివార్డులో వెంటనే వీది దీపాలు ఏర్పాటు చేయాలని సూచించార. దోమలు నివారణకు ప్రధాన కాల్వల్లో జేసీబీలతో శుభ్రం చేయించాలన్నారు. పట్టణంలో తాగునీటి సమస్యలు ఎక్కడ ఉన్నా తక్షణమే పరిష్కరించాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, మున్సిపల్ కమీషనర్ హరిబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వెంకన్న, టీపీవో సోమయ్య, టీపీఎస్ అంజయ్య, రెవెన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, జాఫర్, జూనియర్ అకౌంట్స్ ధనుంజయలు పాల్గొన్నారు.



## నేడు కోదాడ విద్యుత్ అంతరాయం

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ అవుట్ డోర్ సబ్‌స్టేషన్ పరిధిలోని కోదాడటౌన్, 11కెవి టౌన్ 4 ఫీడర్ , 11 కెవి తమ్మర ఇండ్రస్టీయల్ ఫీడర్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట, మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ ఎఇ బాణోతు నర్సింహ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు శ్రీరంగాపురం, ఖమ్మం క్రాస్‌రోడ్డు, గణేష్‌నగర్, శివసాయి నగర్, తమ్మర గ్రామ ఏరియాలో అంతరాయం ఉంటుందని ఈ విషయాన్ని వినియోగదారులు గమనించగలరని కోరారు.

## న్యాయవాదిపై దాడిని ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/కోదాడ:** సూర్యాపేటలో న్యాయవాది కిషోర్‌పై జరిగిన దాడిని కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం వారు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, న్యాయవాదిపై దాడిచేసిన సంబంధిత వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగుబండి కృష్ణమూర్తి, సుధాకర్‌రెడ్డి, ఈదుల కృష్ణయ్య, పాలేటి నాగేశ్వరరావు, అక్కిరాజు యశ్వంత్, కరిముల్లా, హుస్సేన్, ధనలక్ష్మి, మురళి, నయీం, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహారంతోనే ఆరోగ్యం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని సూపర్‌వైజర్ పద్మ అన్నారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం సీతారాపురం అంగన్‌వాడి సెంటర్‌లో పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లల గురించి పౌష్టికాహారం మంచిగా తీసుకోవాలని అవగాహన కల్పించారు. వయస్సు తగ్గ బరువు, ఎత్తు ఉండాలని, గ్రోత్ పర్యవేక్షణ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ చంద్రకళ, శేషు, మణి, నాగమణి, విజయ, గౌస్య, నజీమా, షబానా, మేరాజ్, ఆయా శైలజ, ఏఎన్‌ఎం సంధ్యారాణి, ఆశా వర్కర్ నాగమణి, ఆర్‌పీలు లక్ష్మి ప్రసన్న, మోహనలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.



# సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసే వరకూ పోరాటం



**ప్రజాపక్షం/వేములపల్లి:** మండల కేంద్రంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసే వరకు మా పోరాటం ఆగదని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అన్నారు.గురువారం అద్దంకి నార్కెట్పల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా మిర్యాలగూడ దామరచర్ల సిపిఐ పార్టీ కార్యదర్శులతో కలిసి మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఈ రహదారిపై అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డప్పటికీ సర్వీస్ రోడ్డు నిర్మించే ప్రయత్నం చేయకపోవడం బాధాకరమన్నారు.గత రెండు నెలల్లోనే మండల కేంద్రానికి చెందిన సుమారు ఆరుగురు వ్యక్తులు రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారి వెంట సర్వీస్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసే వరకు సిపిఐ మరింత బలంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ,దామరచర్ల సిపిఐ కార్యదర్శులు ఎండి సయ్యద్, లింగా నాయక్,రైతు సంఘం కార్యదర్శి మద్దిరాల వెంకట రెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కౌన్సిల్ మెంబర్ వల్లంపట్ల వెంకన్న, సీనియర్ నాయకులు రంగారెడ్డి,కొర్ర శ్రీనివాస్ నాయక్ కార్మిక సంఘం నాయకులు పుట్టల కృష్ణయ్య, సిపిఐ నాయకులు పెదపంగా ఆనందం, మాతంగి సత్యం, బస్కా పరమేష్,జడ భీమయ్య ,సంపతి మహేష్, వలంపట్ల సుధాకర్,నెహ్రూ నాయక్ గుడుగుంట్ల విజయ్, మురళి, కుమ్మరి రాములు తదితరులు పాల్గొన్నారు

# నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నాసా స్పేట్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025 జాతీయ స్థాయిలో పట్టణంలోని కేశవ్‌నగర్‌కు చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు అన్నారు. గురువారం కాంటెస్ట్‌లో తమ పాఠశాల మొదటి బహుతి సాధించిందని, విజేతలైన విద్యార్థిని, విద్యార్థులు కనిష్క, నిత్యశ్రీ, ఆర్య శ్రీను, దీక్షిత, థామస్వి, సంహిత, మనీష్‌రెడ్డి, దేవ్‌రాజ్, అక్షిత, సాయిచరణ్‌లను రూరల్ సీఐ పీఎన్‌డి.ప్రసాద్, ఎస్ఐ కృష్ణయ్యలు బంగారు పతకం, మెమెంటో, సర్టిఫికెట్స్‌తో అభినందించారు. కార్యక్రమంలో డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, జోనల్ కోఆర్డినేటర్ నాగేంద్ర, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాస్, ఐపీఎల్ ఇన్‌చార్జి శ్రీను, ఉపాధ్యాయులు హఫీజ్, ప్రశాంత్, భార్గవి, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కూలీకి ఉపాధి హామీ పని కల్పించాలి



**ప్రజాపక్షం/చండూరు:** ప్రతి కూలీకి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పని కల్పించే విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఎంపిడిఓ యాదగిరి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని శిర్ధపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీల నుండి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలంలో వడదెబ్బలకు కురికాకండా ఉదయం పూటనే 5గంటల పని చేస్తూ దినసరి కూలీ 307 రూపాయలు పొందే విధంగా చూసుకోవాలని కూలీలకు సూచించారు. వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మంచి నీరు , నీడ , వైద్య సదుపాయాలు తప్పని సరిగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయితీ రికార్డులను తనిఖీ చేశారు. నర్సరీని పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ శ్రీనివాస్ , పంచాయితీ కార్యదర్శి , ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం

**ప్రజాపక్షం/చండూరు:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చండూరు తహసీల్దార్ దశరథ అన్నారు. గురువారం మండల పరిధిలోని పుల్లెంలలో ఐకెపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు అక్కడే రైతుల దప్పిక కోసం టిఆర్ ఫౌండేషన్ సహకారంతో చల్లని త్రాగునీటి టిన్నులో ఏర్పాటు చేసిన చలివేంద్రంను తహసీల్దార్ దశరథ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు సురక్షితమైన చల్లని త్రాగునీరును టిన్నుల ద్వార రైతుల దప్పికను తీర్చుతున్న టిర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్‌రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పుల్లెంల మాజీ సర్పంచ్ బొబ్బల సంధ్యామనోహర్ రెడ్డి, ఏపిఎం పుల్లయ్య , పంచాయితీ కార్యదర్శి నాతాల ప్రభువర్ధన్ రెడ్డి, ఏఈఓ పవన్, ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, ఇరిగి శివ, మందడి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.






## విద్యుత్ మోటార్లు స్వాధీనం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** మున్సిపల్ నల్లాలకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి వాటర్‌ను చోరీ చేస్తున్న గృహాల జయమానుల ఇండ్లపై తనిఖీలు చేసి మున్సిపల్ సిబ్బంది వారి విద్యుత్ మోటార్లను గురువారం స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చివరి ప్రాంతాల వారికి మున్సిపల్ వారు నల్లాల ద్వారా అందిస్తున్న నీరును కొంత మంది గృహ యజమానులు అక్రమ పద్ధతిలో నల్లాలకు నేరుగా 1హెచ్‌పి విద్యుత్ మోటార్లు బిగించి నీటిని చోరీ చేస్తున్నట్లు పలు వార్డుల నుండి ప్రజలు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మున్సిపల్ వాటర్ సప్లాయి విభాగం ఉద్యోగులు పట్టణంలో ప్రత్యేక బృందంచే తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ మున్సిపల్ వాటర్ చోరీ చేస్తే నేరమన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడి జరిమానాలతో పాటు శాశ్వతంగా నల్లా కనెక్షన్లు తొలగిస్తామని హెచ్చరించారు.

## మద్దతు ధర అందించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** వ్యవసాయ మార్కెట్‌కు రైతులు తీసుకవచ్చిన వరి ధాన్యానికి మద్దతు ధర అందించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ వ్యాపారులను కోరారు. గురువారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన ఆయన అక్కడ జరుగుతున్న ధాన్యం కొనుగోళ్ళను పరిశీలించి రైతులకు అందుతున్న మద్దతు ధరను అడిగి తెలుసుగున్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి ప్రకటించిన రూ. 2320తో పాటు క్వింటాకు రూ. 500 బోనస్ అందించేలా చూడాలన్నారు. అలాగే బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2300లు ధర అందించాలన్నారు. వ్యవసాయ మార్కెట్‌కు 616 మంది రైతులు 19వేల 198 క్వింటాల ధాన్యాన్ని అమ్మకానికి తేగా ఇందులో జైశ్రీరాం ధాన్యానికి క్వింటాకు రూ. 2379లు ధర పలికింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి సంతోష్ కుమార్, అసిస్టెంట్ సెక్రటరి ఖాశీం పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు వేలాదిగా తరలి రావాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించే బిఆర్‌ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు తాటి కొండ సీతయ్య అన్నారు. గురువారం మండలంలోని వెంపటి గ్రామంలో రజతోత్సవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కార్యకర్తలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ తన 15నెలల పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి కేవలం కెసిఆర్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు తూనికి సైదులు, భిక్షం, జక్కి సతీష్, పరుష రాములు, సోమయ్య, నవీన్ పాల్గొన్నారు.





## వనజీవి నివాళులు

**ప్రజాపక్షం/చిట్యాలః** పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్యకు నల్లగొండ జిల్లా కుమ్మరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన తాడూరి చంద్రం గురువారం నివాళులు అర్పించారు. ఖమ్మం జిల్లాలోని రెడ్డిపల్లి గ్రామంలోని ఆయన కుటుంబ సభ్యులను ఆయన కలుసుకుని తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృక్షో రక్షితి రక్షితః అనే నినాదంతో కోటి మొక్కలను నాటి రాష్ట్రంలో పచ్చదానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పద్మశ్రీ అవార్డు పొందిన ఆయనకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని చంద్రం కోరారు.

## హంగ్రీ బర్డ్స్ హోటల్‌లో ఈగల బిర్యానీ



**ప్రజాపక్షం/చివ్వెంల:** మండలంలోని దురాజ్‌పల్లిలో 65వ నెంబర్ జాతీయ రహదారి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హంగ్రీ బర్డ్స్ హోటల్‌లో కొందరు భోజన ప్రియులు గురువారం బిర్యానీ తినేందుకు వెళ్లగా నిర్వహకులు వారికి ఈగల బిర్యానీ పెట్టారు. దీంతో వారు హోటల్ నిర్వహకులను ఇదేమని ప్రశ్నిస్తే వారు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. బిర్యానీకి సంబంధించిన బిల్లును ఇవ్వాలని యాజమాన్యం పట్టు పట్టడంతో దాన్ని చెల్లించి తమ సెల్ ఫోన్‌లో ఈగలు ఉన్న బిర్యానీ చిత్రాలను తీసి వాట్సాప్ ద్వారా జిల్లా ఫుడ్ సెఫ్టి అధికారికి ఫిర్యాదు చేశారు.

## పౌష్టికాహారం అందించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ(శాలిగౌరారం):** శాలిగౌరారం మండలం ఊటుకూరు గ్రామంలోని పోషణ పక్వాడ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఎం జ్యోతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. గర్భిణీస్త్రీలు బాలింతలు పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సిహెచ్ .అంజమ్మ,వై సునీత తదితరులు ఉన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.



# శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025/26 విద్యా సంవత్సరానికి ఏలాంటి అనుమతులు లేకుండా శ్రీ చైతన్య విద్యాసంస్థల నిర్వహకులు అడ్మిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే పెద్ద ఎత్తున ప్రచారం మొదలు పెట్టారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా విద్యాసంస్థల యాజమాన్యం అడ్మిషన్లు తీసుకుంటున్న అధికారులు పట్టించుకోవడం లేదవడం లేదన్నారు. వెంటనే విద్యాసంస్థను సీజ్ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు మహేష్, నవీన్, వినయ్, శ్రీధర్ పాల్గొన్నారు.

# రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు అని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు అన్నారు. భువనగిరి మండలంలో పలు గ్రామాలలో నవాత్ పల్లి నందనం, అనాజిపురం, రెడ్డినాయక్ తండ, సురేపల్లి, బొల్లెపల్లి, వడపర్తి, బస్వాపూర్, పెంచికలపాడు గ్రామాలలో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖ బాబురావు ధాన్యం కొనుగోలు కేంద్రాలు అయినా ఐకెపి పిపిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను ధాన్యాన్ని దళారుల చేతిలో అమ్మి మోసపోవద్దని తాము ప్రారంభించిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించి మద్దతు ధర పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిన్నం శ్రీనివాస్, పిట్టల రజిత, భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేట్ కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నచ్చు నాగయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లంల జంగయ్య పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఈనెల 27న వరంగల్ జిల్లాలో జరిగే బీర్ ఎస్ పార్టీ రజితో సభను విజయవంతం చేయాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఫేమస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్యాకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని మాట తప్పిందని ప్రజా సంక్షేమాన్ని విస్మరించి రైతులకు ఇచ్చే రైతుబంధును ఎగ్గొట్టిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏ ఒక్క గ్రామంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు చేపట్టలేదని విమర్శించారు. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ఎరుకల సుధాకర్ గౌడ్, మాజీ రైతుబంధు మండల కన్వీనర్ బొక్క జైపాల్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెంగల్ వెంకట కిష్రనావు, ఆకుల ప్రభాకర్ రావు, గోలి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క రైతుల తమ యొక్క పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పశువులకు వచ్చే సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం 240 పశువులకు టీకాలను వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాల మిత్రలు గోవింద్, కృష్ణ, నరేష్, శేఖర్, సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## బడి బాట కార్యక్రమం

**ప్రజాపక్షం/గుండాల;** మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజినికుమారి ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించి ఆమె మాట్లాడుతూ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్న తల్లితండ్రులకు ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పునర్వసు, ఉపాధ్యాయుల బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జహేదా, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, స్వప్న, ఆయా నాంచారమ్మ, ఆశాలు నజ్మా, సరిత, స్వీపర్ రమేష్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు ఉపాధి అవకాశం

**ప్రజాపక్షం/యాదాద్రి :** యాదాద్రి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు Skyquad Electronics & Appliances Pvt.Ltd. Hyderabd పాల్గొనగా 200 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి పి.సాహితి తెలిపారు. అర్హత, (పదివ తరగతి నుండి ఏదైనా డిగ్రీ , ఐటిఐ, వయస్సు 18 నుండి 30) ఆసక్తి గల యాదాద్రిభువనగిరి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా లేదా రెస్యూమ్‌తో పాటు, విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, రూమ్ నెంబర్ F8, మొదటి అంతస్థు, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయము, న్యూ కలక్టరేట్, యాదాద్రి భువనగిరి జిల్లా నందు తేది :19/04/2025న ఉదయం 11:00 గంటలకు, ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సిందిగా కోరుతున్నారు.

## ముగిసిన కేంద్రీయ విద్యాలయ ప్రాంతీయ క్రీడా చాంపియన్‌షిప్ చదరంగం పోటీలు



**ప్రజాపక్షం/యాదాద్రి :** పీఎం కేంద్రీయ విద్యాలయ, భువనగిరి వేదికగా నిర్వహించబడిన కేంద్రీయ విద్యాలయ ప్రాంతీయ క్రీడా ఛాంపియన్షిప్ చదరంగం పోటీలు ఘనంగా ముగిశాయి. రెండు రోజుల పాటు సాగిన ఈ మేధోమయ పోటీ చివరి రోజు గౌరవప్రదంగా ముగిసింది. ఈ పోటీలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన 74 కేంద్రీయ విద్యాలయాల నుండి వచ్చిన అత్యుత్తమ యువ మేధావులు పాల్గొన్నారు. వారు చూపిన వ్యూహాత్మక నైపుణ్యం, పట్టుదల, క్రీడాస్ఫూర్తి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. మొదటి రోజు నిర్వహించిన మూడు రౌండ్ల పోటీలు ప్రామాణికతతో, ఉత్సాహంతో సాగాయి. రెండో రోజు మిగిలిన రెండు రౌండ్లు హైదరాబాద్ చదరంగ సంఘం అధికారుల పర్యవేక్షణలో అత్యంత నిఖ్సానంగా నిర్వహించబడ్డాయి. ప్రతి గేమ్లోనూ స్పష్టమైన ఏకాగ్రత, ముందస్తు ఆలోచన, మానసిక ధైర్యం కనిపించాయి. ప్రేక్షకులు, కోచ్లు, ఉపాధ్యాయులు ఉత్కంఠగా గేమ్స్ను ఆసక్తిగా గమనించారు. చివరిగా, గౌరవనీయులైన ముఖ్య అతిథులు డాక్టర్. నిరజ్ కుమార్ (AIIMS న్యూరాలజీ విభాగాధిపతి) , డాక్టర్. అశోక్ వర్ధన్ (AIIMS సీనియర్ ఫ్యాకల్టీ)ల ఉత్సాహవంతమైన గౌరవప్రదమైన కార్యక్రమం అద్భుతంగా జరిగింది. విజేతలకు ట్రోఫీలు, పతకాలు, సర్టిఫికెట్లు పంపిణీ చేయబడినాయి.

## గంజాయి డ్రగ్స్ నివారణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లాలో వందల కోట్ల విలువ చేసే డ్రగ్స్ గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడుతున్నా అధికారులు అరెస్టులు చర్యలు తప్ప దీర్ఘకాలిక నియంత్రణ ప్రణాళికలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని దీనిపై ప్రత్యేకమైన బృందాలను ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. యువ చైతన్య సైకిల్ యాత్ర గురువారం పోచంపల్లి మండలానికి చేరుకున్న సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్నా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం అదేవిధంగా యువతను డ్రగ్స్ గంజాయి బారి నుండి దూరం చేసే ప్రయత్నాలు చేయకపోవడం శోచనీయమని అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక జగన్, బండారు శ్రవణ్, ఎండి సోహెల్, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, హర్షవర్ధన్ రెడ్డి, చుక్క రజినీకాంత్, వంగూరి అనిల్ పాల్గొన్నారు.





## స్కూలు బ్యాగుల పంపిణీ

**ప్రజాపక్షం/నందికొండ:** గురుకుల పాఠశాల విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ అన్నారు. నందికొండ మున్సిపాలిటీలోని మహాత్మా జ్యోతిభా పూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఏటీపీ గాయత్రి ఆధ్వర్యంలో 5 నుండి 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం స్కూలు బ్యాగులను పంపిణీ చేశారు.విద్యార్థుల వసతుల కల్పనకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపించి బాగా చదివి ఉన్నత స్థితికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## డి సిల్ట్ పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** పట్టణంలో ప్రధాన మురుగు కాల్వల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను మున్సిపల్ అధికారులు గురువారం తొలగించే పనులను చేపట్టారు. కమిషనర్ బి శ్రీనివాస్ ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని మురుగు కాల్వలో సిల్ట్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిల్ట్ తొలగించేందుకు మున్సిపల్ నిధులు రూ. 25లక్షలు కేటాయించినట్లు తెలిపారు. మున్సిపల్ డిఈ సత్యారావు, శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎఈ తిరుమలయ్య పాల్గొన్నారు.

## మార్కండేయ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/చందంపేట**; నల్గొండ జిల్లా చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన పంబల మార్కండేయ మరణం బాధాకరం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. ఏకుల రాజారావు, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు బోయిని చంద్రమౌళిలు అన్నారు. గురువారం మార్కండేయ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఆయన కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు. నివాళులర్పించిన వారిలో మాల మహానాడు దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినకర్, మురళి, వెంకటయ్య, వెంకటయ్య, లక్ష్మయ్య ఉన్నారు.



## ద్విచక్రవాహన దారుడిపై పోలీసుల దాడి

**ప్రజాపక్షం/మునుగోడు:** మండల కేంద్రంలో ప్రతి వారం సంత నిర్వహిస్తారు.ఈ సంతలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అంగడి నుండి కూరగాయలతో పాటు ఇంట్లో ఉపయోగించే అన్ని రకాల వస్తువులను కొనుగోలు చేస్తూ ఉంటారు. అందులో భాగంగా గురువారం ఓ గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు అంగట్లో కూరగాయలను కొనుక్కొని తన స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా స్థానిక పోలీసులు సంతలో వాహనాలకు చలాన్లు వేస్తున్నారు.అదే సమయంలో అద్విచక్ర వాహనాన్ని ఒకానిస్టేబుల్ ఆపాడు సార్ నేను నల్లగొండలో మున్సిపాలిటీలో పని చేస్తానని అనాథ శవాలను తరలిస్తానని ఈరోజు నాకు నైట్ డ్యూటీ ఉన్నది డ్యూటీకి పోవాలని చెప్పిన వినకుండా అసభ్య పదజాలంతో ద్విచక్ర వాహనదారులపై ఆ కానిస్టేబుల్ వాగ్వాదానికి దిగి అతనిపై సంతలో బహిరంగంగానే ఆ కానిస్టేబుల్ తో పాటు ఉన్నత పోలీసు అధికారులు అసభ్య పదజాలంతో తిట్టుకుంటూ దాడి చేశారు. ఇదంతా గమనించిన స్థానిక ప్రజలు సంతలో ట్రాఫిక్ ను నియంత్రణ చేయాల్సిన పోలీసులు



ఇక్కడ కేసులు రాయడం ఏందని ప్రశ్నిస్తున్నారు. తనపై అకరణంగ బహిరంగంగా చేయి చేసుకున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ద్విచక్ర వాహన దారుడు పై దాడి చేసిన ఆ కానిస్టేబుల్ పోలీస్ స్టేషనుకు వచ్చిన భూ సమస్యల వివాదంలో తలదల్చుకుంటూ భూ సమస్యలను నేను పరిష్కరిస్తానని ఇరు వర్గాల మధ్య తల దూరుస్తున్నాడన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## ఉచితంగా 'గ్రహణం మొర్రి' శస్త్ర చికిత్స

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లిః** పుట్టుకతో వచ్చిన గ్రహణ మొర్రి సమస్యతో దీర్ఘకాలికంగా బాధపడే పిల్లలకు కామినేని డెంటల్ కళాశాలలో ఉచితంగా అత్యాధునిక శస్త్ర చికిత్స అందించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి మహేష్ తెలిపారు. గురువారం స్థానిక కామినేని డెంటల్ కాలేజీలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామినేని డెంటల్ కాలేజీ యాజమాన్యం చేపట్టిన సామాజిక బాధ్యతలో భాగంగా సుమారు రూ. 50 వేల నుండి రూ. 1 లక్ష వరకు ఖర్చు అయ్యే ఈ చికిత్సను నార్కట్‌పల్లిలోని కామినేని డెంటల్ కాలేజీలో ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. చికిత్స చేయించుకోదలచిన వారు కేవలం గుర్తింపు కార్డు తో ఆసుపత్రికి వస్తే చాలని, మిగతావని ఆసుపత్రి యజమాన్యం భరిస్తుందని ఆయన వివరించారు. తద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు నిర్మించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రహణ మొర్రితో బాధపడే పిల్లలకు ఆశాజనక భవిష్యత్తు లభించనుందని ఆయన తెలియజేశారు. ఈసదవకాశాన్ని పరిసర ప్రాంతాలవారు సద్వినియోగ పరుచుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో కమ్యూనిటి డెంటల్ డిపార్ట్‌మెంట్ అధిపతి డా. యశ్వంత్ కుమార్ , ఏవో భాష తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరికి చేరుకున్న బిఆర్‌ఎస్ పాదయాత్ర

**ప్రజాపక్షం/భువనగిరి** : ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావాలని బీఆర్‌ఎస్వీ బిఆర్‌ఎస్‌వై ఆధ్వర్యంలో వేములకొండ నుండి యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వరకు చేస్తున్న పాదయాత్ర గురువారం భువనగిరికి చేరుకుంది. భువనగిరి పట్టణ కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద స్వాగతం పలికి రాయగిరి వరకు వారితో పాటు పాదయాత్ర చేసిన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఘనసాగరం పలికారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి, మాజీ జడ్పీటిసి సందేల సుధాకర్, మాజీ మోత్కూరు మార్కెట్ చైర్మన్ చిప్పలపెల్లి మహేంద్ర, అడ్వకట్ సామ రాజేందర్ రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కుతాడి సురేష్, బిఆర్‌ఎస్‌వి, బిఆర్‌ఎస్‌వై వల్లమల్ల కృష్ణ, కడారి స్వామి యాదవ్, బూరుగు నవీన్ గౌడ్, శిగ వెంకట గౌడ్ పాల్గొన్నారు.



## చెక్కుల అందజేత

**ప్రజాపక్షం/ఎర్రవల్లిః** అలంపూర్ నియోజకవర్గంలో ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన భగవాన్ జి కీ సీఎంఆర్ఎఫ్ ద్వారా 19,500/ రూపాయల చెక్కును అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఎమ్మెల్యే తో పాటు బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు వావిలాల రంగారెడ్డి, బుక్కపురం నరేంద్ర రెడ్డి, ఎర్రవల్లి పల్లె రాజు, బీచుపల్లి అంజి ముదిరాజ్, వేణు చారి, వినోద్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## చిరుధాన్యాల గురించి తెలుసుకోవాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** ః గర్భిణీలకు, బాలింతలకు చిరుదాన్యాల గురించి అంగన్వాడీ టీచర్లు తెలియజేయాలని ఐసిడిఎస్ సిడిపిఓ శైలజ అన్నారు. గురువారం భువనగిరిలోని హనుమాన్‌వాడలో ప్రాజెక్టు అర్బన్ 1 అంగన్వాడీ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1000 గోల్డెన్ డేస్ గురించి కూడా వివరంగా చెప్పాలన్నారు. ఆకలి పరీక్షలు, అన్నప్రసన్న కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ పద్మ, అంగన్వాడి టీచర్లు ధనలక్ష్మి, పద్మ, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.



## రైతు రాజ్యమే ప్రభుత్వ పాలసీ

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి రైతులు మోసపోవొద్దని ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి కోరారు. గురువారం తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి, వెంకటాపురం, మాదాపురం గ్రామాల్లో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్లవేళలా రైతుల శ్రేయస్సు కోసం పాటు పడుతుందని, రైతు రాజ్యమే ప్రభుత్వ పాలసీ అని ఐనాల చైతన్య అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ ఛైర్మన్ నాగాయపల్లి నర్సింహారెడ్డి, ఐకేపీ ఏపీఎం యాదగిరి, సీసీ పరుశురాం, ఆలేరు మార్కెట్ కమిటి డైరెక్టర్ పట్టు నాయక్, నాయకులు శంకర్ నాయక్, భాస్కర్ రెడ్డి, మోహన్ బాబు నాయక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జైబీమ్ జై బాపు సంవిధాన్



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్ గారి ఆధ్వర్యంలో దత్తయపల్లి, వెలుపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో గల్లి గల్లి తిరుగుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలని రాజ్యాంగాన్ని కాపాడుకుందాంమని,స్వతంత్ర సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ, అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, వారి పట్ల నిండు పార్లమెంట్ సాక్షిగా చులకన చేసి మాట్లాడిన విషయాలను తెలంగాణ ప్రజానీకానికి తెలపడానికి పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ధనవత్ మోహన్ బాబు, మార్కెట్ కమిటి డైరెక్టర్ పట్టు నాయక్, జిల్లా నాయకులు పంగల బాలకృష్ణ, బీసీసెల్ జిల్లా కోర్డినేటర్ దేవరుపల ఐలయ్య పాల్గొన్నారు.

## నేడు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/డిండి;** ప్రభుత్వం రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని ఏర్పాటు చేస్తున్న ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఉదయం డిండి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించనున్నట్లు డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు గురువారం తెలిపారు. ఎంఎల్ఏ పర్యటన విజయవంతానికి కాంగ్రెస్, సిపిఐ మిత్రపక్షాల నాయకులు, తాజామాజీ ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

## జానారెడ్డికి శిక్షించాలి

**ప్రజాపక్షం/నిడమనూరు:** మండల పరిధి బోక్క మంతలపాడు గ్రామంలో దళిత యువతి ధర్మారపు మల్లేశ్వరిని ప్రేమ పేరుతో మోసగించి ఆమె ఆత్మకు కారణమైన కుక్కల జానారెడ్డిని ఉరితీయాలని కోరుతూ మల్లేశ్వరి బంధువులు గ్రామస్తులు బుధవారం రాత్రి క్యాండిల్స్, ఫ్లక్సీలతో గ్రామ విధులలో నిరసన తెలుపుతూ ఆమె కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపారు, అగ్రకుల దురహంకారంతోనే దళిత యువతి మల్లేశ్వరిని వివాహం చేసుకోవడానికి నిరాకరించడం జరిగిందని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితుడిని కఠినంగా శిక్షించాలని కుల వివక్షతకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు.



# లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం

- ఎస్‌పి రోహిత్ రాజ్
- రూ. 3 కోట్ల అంతరాష్ట్ర రహదారి ప్రారంభం
- త్వరలో ఆసుపత్రులు ఏర్పాటు





**ప్రజాపక్షం/చర్ల :** మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోతే పునరావాసం కల్పిస్తామని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. గురువారం చర్ల మండలం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దున ఉన్న పూసుగుప్ప గ్రామం నుండి ఛత్తీస్‌గఢ్ బోర్డర్ వరకు రూ.3 కోట్లతో నిర్మించిన అంతరాష్ట్ర రహదారిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌పి విలేకరులతో మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో నెలరోజుల పాటు భద్రతా బలగాల పహారా నడుమ 1.9 కి.మీ దూరం వరకు రహదారి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ రహదారి పూర్తి కావడంతో తెలంగాణఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు పెరిగి సమీప అటవీ గ్రామాల ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. క్రమంగా మావోయిస్టుల ప్రభావం తగ్గుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సరెండర్ పాలసీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ప్రవేశపెట్టిన చేయూత పథకం పట్ల ఆకర్షితులై ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 220 మంది మావోయిస్టులులొంగిపోయినట్లు ఎస్‌పి చెప్పారు. లొంగిపోయిన వారికి పునరావాస పథకం ద్వారా అన్ని సౌకర్యాలుకల్పిస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి రెండేళ్ల క్రితం 44 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉండగా చేయూత పథకానికి ఆకర్షితులై పెద్ద సంఖ్యలో లొంగిపోయారని, ఇకా ఆరుగురు మాత్రమే అడవుల్లో ఉన్నారన్నారు. వారిని కూడా జనజీవన స్రవంతిలోనికి తీసుకొచ్చే ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పూసుగుప్ప, చెన్నాపురం వంటి మారుమూల గ్రామాల్లో అతిత్వరలో సకల సౌకర్యాలతో ఆస్పత్రులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎస్‌పి రాక సందర్భంగా చర్ల సిఐ రాజువర్మ ఆధ్వర్యంలో పోలీస్, సిఆర్‌పిఎఫ్ బలగాలు భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్ తోపాటు ఎస్‌బి సిఐ శ్రీనివాస్, చర్ల సిఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డితో పాటు సిబ్బంది ఉన్నారు.



## ఎన్‌డిసిసిబి బ్యాంకు ప్రారంభం

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్ డిసిసిబి బ్యాంకును ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, కలెక్టర్ హనుమంతరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి, పాశం సంపత్ రెడ్డి, అందేల లింగం యాదవ్, పల్లె ప్రవీణ్ రెడ్డి, డిడిఎం నాబార్డ్ వినయ్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ జహంగీర్, డైరెక్టర్ నోముల వెంకన్న, మేనేజర్ స్నేహలత పాల్గొన్నారు.

## దైద నాగరాజుకు డేస్ప్రింగ్ యూనివర్సిటీ డాక్టరేట్

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** నిత్యం ప్రజాసేవకే అంకితమై , బాటసారుల ఆకలి తీర్చుతూ , రక్తదానం చేస్తూ ప్రాణాలను కాపాడుతున్న యువకిశోరం , నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన దైద నాగరాజు కు ప్రపంచ అగ్రరాజ్యమైన అమెరికా దేశానికి చెందిన డేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టాక్సెస్ వారిచే గౌరవ డాక్టరేట్ అవార్డు దక్కింది. గురువారం హైదరాబాద్‌లో గాడ్ సన్ హోలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడమీ చైర్మన్ అండ్ డైరెక్టర్ డా. ఎం వి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన అవార్డు పంపిణీ కార్యక్రమముకు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డా. జీవి వెన్నెల గద్దర్ ముఖ్య అతిథిగా విచ్చేశి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది జన్మిస్తారు కానీ ప్రజల గుండెలలో కొద్ది మంది మాత్రమే స్థిరస్థాయిగా నిలుస్తారని , వారిలో దైద నాగరాజు కూడా చోటు సంపాదించుకున్నారన్నారు. సమాజ సేవ , సాంస్కృతిక , కళా, సాహిత్య రంగానికి విశిష్ట సేవలందించి గౌరవ డాక్టరేట్ పొందిన వారికి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రోత్సహించారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని దళిత నిరుపేద కుటుంబానికి చెందిన దైద లింగయ్య, సాయమ్మ కుమారుడు నాగరాజుకు సామాజిక సేవ సాంస్కృతిక సాహిత్య కళారంగానికి అందించిన సేవలను గుర్తించి హానరరి డాక్టరేట్ఇన్ సోషల్ సర్వీస్ (Honorary Doctarate in Social Service) విభాగంలో డే స్ప్రింగ్ తీయలాజికల్ యూనివర్సిటీ టాక్సెస్ అమెరికా వారిచే తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ డా. జీవి వెన్నెల గద్దర్ చేతుల మీదుగా నాగరాజు కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దైద మాట్లాడుతూ ప్రపంచ అగ్రరాజ్యమైన అమెరికా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ స్వీకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన డా ఎం వి ప్రసాద్ , డే స్ప్రింగ్ తీయలాజికల్ యూనివర్సిటీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తలసేమియా వ్యాధి నివారణకు ఐటిసి చేయూత



**ప్రజాపక్షం/భద్రాచలం :** పుట్టుకతో వచ్చే తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నివారణకు స్థానిక ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారు రూ.5 లక్షల విలువచేసే 1800 పరికరాలు గురువారం అందజేశారు. ఈ మేరకు రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ డా. ఎస్ఎల్ కాంతారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మూడేళ్లపాటు చేయూత నందించాలని కోరడంతో ఐటిసి ప్రతినిధులు అంగీకరించారు. ఇండియన్ రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నివారణ పరీక్షలకు ఎలక్ట్రోఫర్సీస్ పద్దతిలో నిర్వహిస్తామని, ప్రైవేటు లేబరేటరీలో రూ.2 వేలు ఖర్చు అవుతుందని, ఇక్కడ దొరికే ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వై సూర్యనారాయణ, రాజారెడ్డి, కామేశ్వరరావు, భూపతిరావు, దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సోలిపురం వెంకటరెడ్డికి ఘన నివాళి

**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలం లోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ప్రముఖ పాత్రికేయుడు జర్నలిస్ట్ సోలిపురం జయ చంద్రారెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి దశదిన కర్మ సందర్భంగా గురువారం ఘన నివాళులర్పించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నునావత్ శ్వరరావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, పలు పార్టీల నాయకులు వెంక రెడ్డికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోలిపుర వెంకటరెడ్డి గ్రామంలో ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామం లోని పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కమ్మగా తిన్న.. సన్నబియ్యం బువ్వ

- లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన పొదెం



**ప్రజాపక్షం/భద్రాచలం :** పట్టణంలోని సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట రాష్ట్ర అటవి అభివృద్ధి సంస్థ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఏజెన్సి సభ్యులు పొదెం వీరయ్య గురువారం భోజనం చేశారు. ఈ మేరకు లబ్ధిదారుడైన కొండా సతీష్ గృహానికి చేరుకోవడంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం అయన ఇంటి వారితో పాటు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి క్రింద కూర్చుని సహపంక్తి సన్నబియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా వీరయ్య లబ్ధిదారుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ దొడ్డు బియ్యం పంపిణీ చేసేరోజుల్లో వాటిని తీసుకునేందుకు లబ్ధిదారులు వచ్చేవారు కాదని, ఇప్పుడు సన్నబియ్యం ఇస్తుండటంతో ప్రజల్లో సంతోషం ఉందన్నారు. ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోందని, రూ.500 లేక గ్యాస్ సిలెండర్ అందిస్తుందని, అర్హులైన వారందరికీ పథకాలు అందుతుండటంతో ప్రతీ కుటుంబం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చింతిర్యాల రవికుమార్, వాసిరెడ్డి సాంబశివరావు, సాంబయ్య, సరిత, శ్రీను పాల్గొన్నారు.

## యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

**ప్రజాపక్షం/ తల్లాడ :** నేటి యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై మ క్కువ పెంచు కోవాలని తల్లాడ ఎస్సై కొండ లరావు సూచించారు. గురు వారం తల్లాడలో జరిగిన కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అందచే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడులూ క్రీడల వలన మానసికోల్లాసంతో పాటు శరీర ధారుఢ్యం పెంపొందుతుందని, క్రీడల్లో రాణించి తమ నైపుణ్యాన్ని వెలికి తీసి భవిష్యత్‌కు చక్కని పునాదాలు వేసుకోవాలని కోరారు. అనంతరం క్రీడాకారులు ఎస్సైను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ బాలాజీ, క్రీడాకారులు సురేష్,రాము, పెంటు రవి, సూరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వార్షికోత్సవం





**ప్రజాపక్షం/వైరా:** వైరాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జోనల్ అధికారి స్వరూపారాణి పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ సమత ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవం కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రిటైర్డ్ కాబోతున్న లెక్చరర్లు శివకుమారి, షకీనా బేగంను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, శీలం వెంకటనర్సిరెడ్డి, దొబ్బల సౌజన్య, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం సఖినవీడు గ్రామంలో పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆదేశాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై కార్యకర్తలు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మొలుగుమాడు, ఇసగాలి, రామన్నపాలెం గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బండారు నర్సింహారావు, శీలం ప్రతాప్‌రెడ్డి, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మ ణరావు, పంబి సాంబశివరావు, రాజీవ్‌గాంధీ, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాక్షస పాలనలో యమకింకర్లుగా మారిన పోలీసులు



-కాంగ్రెస్ దుష్టపాలనకు చర్మ గీతం పాడుదాం
-ముగ్గురు మంత్రులు ఉన్నా.. జిల్లా అభివృద్ధి శూన్యం
-ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపి నామ







**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాక్షస పాలన కొనసాగుతుందని రాక్షస పాలనలో పోలీసులు యమకింకర్లుగా మారి ప్రజలను బిఆర్ఎస్ కార్యకర్తలను పీడిస్తున్నారని రాక్షస పాలనకు రానున్న రోజుల్లో చర్మ గీతం పాడుదామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, అన్నారు. ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ 25 వసంతాల రజిత ఉత్సవ సభను విజయవంతం చేయాలని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగిన పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశంలో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి అధ్యక్షతనలో వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. రైతు రాజ్యమని చెప్పుకుంటూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వడ్లు కొనుగోలు కేంద్రాల్లో దళారుల వ్యవస్థ రాజ మేలుతుందని, అకాల వర్షాలు వచ్చినా వడ్లను కొనుగోలు చేయకుండా గోనెసంచుల విషయంలో రాజకీయం చేస్తూ రైతులను ఇబ్బందులు పెడుతున్నారు అని విమర్శించారు. సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల ప్రభుత్వ భూములను అమ్మేందుకు రేవంత్ సర్కార్ కుట్ర పండిందని, దాన్ని బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకించారని అన్నారు. కాంగ్రెస్ రాక్షస పాలనలో పోలీసులు యమకింకర్లుగా మారారని అతి త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని వారన్నారు. ఈనెల 27న వరంగల్ లో జరిగే 25 వసంతాల బిఆర్ఎస్ రజిత ఉత్సవ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు,మాజీ వైస్ జడ్పీ చైర్మన్ ధనలక్ష్మి, అడ్వకేట్ తిరుమల రావు, తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, కొండపల్లి మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కూసుమంచి మండల అధ్యక్షుడు వేముల వీరేశం, కొప్పుల ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రద్దీకి తగ్గట్టుగా బస్సులు నడుపుతున్నాం..



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఖమ్మం రీజినల్ పరిధిలో రద్దీకి తగ్గట్టుగా బస్సులను నడుపుతున్నట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరామ్ తెలిపారు. గురువారం సత్తుపల్లి డిపోను ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ. సరిరాం తనిఖీ చేశారు. డిపో పారామీటర్ల అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలపై తగిన సూచనలు, సలహాలు అందించారు. సత్తుపల్లి డిపో నుండి ప్రతిరోజు ఉదయం మూడు ఏసీ బస్సులు, రాత్రి మూడు ఏసీ బస్సులు హైదరాబాద్‌కు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం నుండి నాన్ స్టాప్ హైదరాబాద్ ఏసీ బస్సులు నడపడం వలన 53% ఓఆర్ పెరిగినట్లు ఆయన వివరించారు. మహాలక్ష్మి స్కీం కింద ఖమ్మం రీజన్ కు 21 బస్సులు కొత్తవి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి , అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, ఏడీసీలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# నేషనల్‌కి ఎంపికైన శైలజ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని ద్వారకాపురి కాలనీకి చెందిన డోజర్ డ్రైవర్ నడ్డి నాగరాజు, నాగేశ్వరమ్మ దంపతుల కుమార్తె శైలజ సాఫ్ట్ బాల్ ఆల్ ఇండియా నేషనల్ కి ఎంపికైంది. శైలజ ఉన్నత చదువులు చదువుతునే కరాటే పై ఉన్న ఆసక్తితో ముందుకు వెళ్తూ, ఆటల్లో రాణిస్తుంది. 10 వ తరగతి నుండే తండ్రి కోరిక మీద కరాటేలో రాణిస్తూ బ్లాక్ బెల్ట్ స్థాయికి చేరుకుంది. కరాటే శిక్షకుడు పిచ్చయ్య, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఏప్రిల్ 15న జరిగిన ఉమెన్ సాఫ్ట్ బాల్ సెలక్షన్స్ లో ఆల్ ఇండియా నేషనల్ కి సెలక్ట్ అయింది. ఆర్మీలో ఉద్యోగం సాధించటమే తన లక్ష్యమని, ఆర్మీలో ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల కోరిక నెరవేర్చుతానంటుంది. శైల జ ప్రస్తుతం ఖమ్మంలోని ఎస్.సి డిడి గర్ల్స్ హస్టల్లో బిపిఈడి మొదటి సంవత్సరం చదువుతుంది. సాఫ్ట్ బాల్ నేషనల్ శిక్షణ నిమిత్తం 10 రోజులు వరంగల్ క్యాంపస్ లో శిక్షణకు వెళ్ళనుంది.

# ఎంపిపిఎస్ పాఠశాల 27వ వార్షికోత్సవ సభ



**ప్రజాపక్షం/కారేపల్లి:** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు ఉన్నాయని ఎంఈవో జయరాజు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని ఎంపిపిఎస్ పాఠశాలలో 27వ వార్షికోత్స సభ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా చాలా స్కూల్‌లో ఇంగ్లీష్ విద్య విధానం 5వ తరగతి వరకు మొదలు పెట్టగా అన్నీ స్కూల్స్‌లలో అద్భుతమైన రిజల్ట్స్ వస్తుందని, చాలా వరకు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్య సంస్థలకు ధీటుగా పని చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాకుండా విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్యాపుస్తకాలు, నోట్ బుక్కులు అందించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్యాం ప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం వనజారాణి, శోభారాణి, గ్రామ పెద్దలు అజ్మీర బిచ్చ నాయక్, మాజీ గ్రామ ఉపసర్పంచ్ రాజేష్, ఏఏపీసీ ఛైర్మన్ విజయ, జీ రమేష్, వి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విచారణ చేపట్టిన డిడి



**ప్రజాపక్షం/ఖమ్మం :** రామచంద్రునిపేట ఆశ్రమపాఠశాల్లో చోటు చేసుకున్న వివాదంపై డిడి మణెమ్మ గురువారం విచారణ చేపట్టారు. ఈ మేరకు తహశిల్దార్ అశోక్ కుమార్, సిఐ అశోక్ కుమార్‌లతో కలిసి విద్యార్థిని నివాస గృహమైన పాతా నారాయణరావుపేటకు వెళ్లిన వారు కుటుంబ సభ్యులతో ఉన్న విద్యార్థినిని విచారించారు. పాఠశాల్లో చోటు చేసుకున్న పరిస్థితులను, వీడియో వివరాలను అడిగారు. అక్కడ జరుగుతున్న పరిస్థితులను తానే స్వయంగా రికార్డు చేసి పంపానని, ఇందులో ఎవ్వరి బలవంతం లేదని ఆ విద్యార్థి అధికారులకు వివరించింది. అనంతరతం పాఠశాల హెచ్‌ఎం, వార్డెన్‌ను జరిగిన విషయంపై ఆరా తీశారు. దీంతో హెచ్‌ఎం తాను ఎలాంటి పొరపాటు చేయలేదని, కోయ తెగకు చెందిన విద్యార్థినీవి అంటూ దూషించలేదని అధికారులకు వివరణ ఇచ్చారు. అనంతరం డిడి మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమకు తెలవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టండి





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని జే.వి.ఆర్ సి.హెచ్.పి వద్ద డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ సింగరేణి డీ.జీ.ఎం సోమశేఖర్ ను కోరారు. పట్టణంలోని జే.వి.ఆర్ ఓసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫిట్ సెక్రటరీ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో డీ.జీ.ఎం సోమశేఖర్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఐ.ఎన్.టి.యూ.సీ బృందంతో కలిసి సి.హెచ్.పి వర్కింగ్ ప్లేస్ లను గురువారం సందర్శించారు. అనంతరం ఉద్యోగుల సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సింగరేణిలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేస్తున్న జే.వి.యర్ సి.హెచ్.పి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇవ్వాలని కోరారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని, యాక్టింగ్ ప్రకారం ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలని కోరారు. ఉద్యోగులకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా ఫిట్ హెడ్ బాత్రూంలు, బైక్ పార్కింగ్ షెడ్, ఆఫీస్ స్టాఫ్ ఫర్నిచర్, క్యాంటీన్ ఫర్నిచర్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఉద్యోగులకు రెస్ట్ హాల్స్ సౌకర్యం, లాకర్ సదుపాయం కల్పించాలని కోరారు. ఉద్యోగులను సైలో బంకర్ నుండి సి.ఆర్.సి తీసుకెళ్ళుట కొరకు కన్వీనెన్స్ వాహనాలను సర్దుబాటు చేయాలని కోరారు. సైలో బంకర్ కు సంబంధించిన లిఫ్ట్ ను వెంటనే మరమ్మతులు చేపించాలని కోరారు. డీ.జీ.ఎం సోమశేఖర్ సానుకూలంగా స్పందించి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు రిషీశ్వర రావు, సీతారామరాజు, బాలాజీ (ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి), కోటేశ్వరరావు (ఇన్చార్జి ఫిట్ సెక్రెటరీ, జే.వి.ఆర్ ఓసి), నాయకులు రామకృష్ణ, రమేష్, వెంకన్న, నాగేందర్ రావు, వెంకటేశ్వర్లు, నవీన్, రత్నాకర్, మురళి, రమేష్, నగేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్య



**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమమైనవిద్యను అందుతుందని నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు గురువారం విద్యార్థులతో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో విద్యను అందించేందుకు అర్హులైన ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అన్ని రకాలు సదుపాయాలు కల్పిస్తోందని, దీనిని అంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం కాంప్లెక్స్ చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను ఆదరిద్దాం, బతకనిద్దాం



**ప్రజాపక్షం/వైరా:** ఆడపిల్లలకు ఆదరిద్దాం, బ్రతకనిద్దాం అని వైరా మండల ప్రత్యేక అధికారి కస్తాల సత్యనారాయణ అన్నారు. వైరా మండలం స్టేజి పినపాక గ్రామంలో గురువారం జరిగిన మా పాప మా ఇంటి మన దీపం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు ఇటీవల ఆడపిల్లకు జన్మనిచ్చిన దంపతులు ఇంటికి వెళ్లి ఆ ఇంటిని అందంగా అలంకరించారు. ఆడపిల్లను పుట్టనిద్దాం...పెరగనిద్దాం అనే నినాదంతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం ఆ దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించి పూలు పండ్లు ఇచ్చి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంల మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వైద్యులు హర్ష, సునీత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు షేక్ బీజాన్‌బీ, సరిత, పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు ఎస్.కళావతి, మంజుల కుమారి, ప్రమీల, అన్నపూర్ణ, గ్రామదీపికలు నిర్మల, ఏఎన్ఎంలు కవిత, ఆశా వర్కర్లు అలివేలు, మంగ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ సర్వీస్ సన్నాహక సమావేశం



**ప్రజాపక్షం/వైరా:** నల్లగొండలో జరిగిన బిఎస్ఎన్ఎల్ సన్నాహక సమావేశంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసాయం రఘురాంరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ బిఎస్ఎన్ఎల్ సర్వీసెస్, అభివృద్ధి సన్నాహక సమావేశంలో వైరాకు చెందిన కాంగ్రేస్ నాయకుడు టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్ మచ్చా రామారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ సేవలో ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకురావాలని ఎంపి రఘురాంరెడ్డి అధికారులు ఆదేశించారు.